

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



శుక్రవారం, 12 జూలై 2024


# సామాన్యుడికి అందుబాటులో నిత్యావసర సరుకుల ధరలు




★ రైతు బజార్లలో రాయితీ బియ్యం, కంది పప్పు విక్రయాలు
★ పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 284 అవుట్ లెట్లు
★ కిలో కందిపప్పు రూ. 160... సోనా మసూరి బియ్యం రూ.49
★ విజయవాడ ఏపీఐఐసీ కాలనీ రైతుబజార్ లో స్టాల్ ను ప్రారంభించిన పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: బహిరంగ మార్కెట్లో చుక్కలు తాకుతున్న నిత్యావసర సరుకుల ధరలను సామాన్యుడికి అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు తెలిపారు. నేటి నుంచి రాయితీపై బియ్యం, కంది పప్పు విక్రయిస్తున్నామని అన్నారు. ఒకరికి 5 కిలోల బియ్యం, కిలో కంది పప్పు ఇస్తున్నామని, కనీస స్థాయిలో నిల్వలు అందుబాటులో ఉంచి ప్రజల డిమాండ్ ఆధారంగా పెంచుతామన్నారు. గురువారం విజయవాడ ఏపీఐఐసీ కాలనీలోని రైతు బజార్ లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో బియ్యం, కంది పప్పు అమ్మకాల కౌంటర్ ను స్థానిక ప్రజా ప్రతినిధులు, పౌర సరఫరాల శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "పేదలకు ఇది పండగ రోజు. సామాన్యుడికి నిత్యావసర సరుకుల ధరలు అందుబాటులో ఉంచాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు 284 స్టాల్స్ ఏర్పాటు చేశాం. కందిపప్పు బహిరంగ మార్కెట్ లో దాదాపు కిలో రూ.181 అమ్ముతున్నారు. బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ అవుట్ లెట్లు ప్రారంభించాం. మా అవుట్ లెట్లులో కిలో దేశవాళి కందిపప్పు రూ.160కే అందిస్తున్నాం. అలాగే సోనామసూరి (స్టీమ్డ్) కిలో రూ.49 , సాధారణ రకం రూ.48కి విక్రయిస్తున్నాం. ప్రతి రోజు 125 క్వింటాళ్ల కందిపప్పు అందుబాటులో ఉండేటట్లు ఏర్పాట్లు చేస్తున్నాము. ప్రజల డిమాండ్ ఆధారంగా పెంచుతాం. రాబోయే రోజుల్లో కందిపప్పు, బియ్యంతో పాటు మిల్లెట్స్, పంచదార, రాగి పిండి తక్కువ ధరకే అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. రైతు, వినియోగదారుడికి మేలు జరగాలన్నదే మా ఆకాంక్ష. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.

★రూ.1000 కోట్లు విడుదల చేశాం

రైతుల సమస్యలు, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై గత ఐదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా అనేక పర్యటనలు చేశాం. వరుస ప్రకృతి విపత్తుల వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. పండించిన పంటకు కనీస గిట్టుబాటు ధర రాక తీవ్ర మనోవేదన అనుభవించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి కూడా గత ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించేది కాదు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, సేకరించిన ధాన్యానికి సకాలంలో డబ్బులు చెల్లించాలని గతంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు కాకినాడలో దీక్ష కూడా చేశారు. అయినా నాటి ప్రభుత్వంలో చలనం రాలేదు. కనీసం రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి డబ్బులు చెల్లించకుండా రూ.1650 కోట్లు బకాయిలు పెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా... ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు చొరవతో రూ. 1000 కోట్లు రైతులకు బకాయిలు చెల్లించాం. మరో రూ. 650 కోట్లు త్వరలోనే చెల్లిస్తాం.

★అయిదుగురు ఐపీఎస్ అధికారుల పాత్ర

రాజకీయాల ముసుగులో కొంతమంది పెద్దలు పేదల బియ్యాన్ని కొల్లగొట్టి కోట్లకు పడగలెత్తారు. మా ప్రభుత్వంలో రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా దాడులు చేస్తూ నియంత్రిస్తున్నాం. రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు ఒక్క కాకినాడలోనే 43,249 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని సీజ్ చేశాం. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో దాడులు జరుగుతున్నాయి. ఈ మాఫియా వెనక చాలా మంది పెద్దల హస్తం ఉందని చెబుతున్నారు. ముఖ్యంగా ఐదుగురు ఐపీఎస్ అధికారుల హస్తం ఉందని అధికారులు గుర్తించారు. దీనిపై సమగ్ర విచారణ జరుగుతోంది. దోషులుగా తేలితే ఎంతటి వారిపైన అయినా కఠిన చర్యలు తీసుకుంటామని" తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ తూర్పు నియోజక వర్గం ఎమ్మెల్యే శ్రీ గద్దె రామ్మోహన రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ శ్రీ సిద్ధార్థ జైన్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎండీ శ్రీ వీర పాండియన్, జిల్లా కలెక్టర్ శ్రీమతి సృజన తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల సమస్యే మా ప్రధాన అజెండా

**సిసి రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొలిశెట్టి**

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, ప్రజల సమస్యే తమ ప్రభుత్వ ప్రధాన అజెండా అని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పట్టణంలోని నన్నయ యూనివర్సిటీ నుంచి ఎన్ హెచ్ 16 అండర్ పాస్ వరకు వెళ్లే సిసి రోడ్డు నిర్మాణం, ఏరియా ఆసుపత్రి తూర్పు గేటు సిసి రోడ్, అగ్గిపెట్టెల కంపెనీ వద్ద సిసి రోడ్డు నిర్మాణాలకు శుక్రవారం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పదివేల మంది విద్యార్థులు గణేష్ నగర్ రహదారి గుండా రాకపోకలు సాగిస్తారన్నారనీ వారందరి ఆకాంక్ష మేరకు ఈ రహదారిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో కొంతమంది తమ పొలాల వద్దకు ఇక్కడ రహదారి నిర్మించాలని ప్రయత్నించారన్నారు. తాను మున్సిపల్ చైర్మన్ గా ఉన్న సమయంలోనే ఈ రహదారిని మంజూరు చేయించామని గుర్తు చేశారు. అయితే తాను గతంలో మున్సిపల్ చైర్మన్ గా ఉన్న సమయంలో అప్పుడే జిల్లా పరిషత్ చైర్మన్ ముల్లపూడి బాపిరాజు సహకారంతో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టే ప్రయత్నం చేసినా అప్పటికే ఎన్నికలు రావడంతో రోడ్డు నిర్మాణం నిలిచిపోయిందన్నారు. ఈ రహదారికి కొండలమ్మ ఆలయం, ఎస్వీఆర్ సర్కిల్ వరకు అవుట్ లెట్ నిర్మిస్తామన్నారు. పట్టణ ప్రజలకు మూడు పూటల నీరందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రహదారులను ఆక్రమించవద్దని, వ్యాపారులు సహకరించాలని కోరారు. త్వరలోనే తాడేపల్లిగూడెంకు క్రికెట్ స్టేడియం మంజూరు కాబోతుందన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి, బీజేపీ నేత ఈతకోట తాతాజీ, శశి విద్యాసంస్థల అధినేత బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ మాట్లాడారు. ఏపీ నిట్ రిజిస్ట్రార్ దినేష్ శంకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జి మురళీ కృష్ణ, కాళ్ళ గోపి, గురుజూ సూరిబాబు, డిప్యూటీ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

శుక్రవారం, 12 జూలై 2024



ADITYA HOSPITALS

ఆదిత్య హాస్పిటల్స్

మల్టీ స్పెషాలిటీ క్లినిక్

Dr. SATHEESH KUMAR ADDANKI MBBS, MD, DNB, FCD PHYSICIAN & DIABETOLOGIST

Dr. VENEELA PASUPULETI MBBS, DGO, DNB GYNAECOLOGIST & OBSTETRICIAN

Our Services
- Specialized Diabetic Care
- Diabetic Foot /wound Care
- Pregnancy / Infertility
- Women Health Problems
- Covid Care / Home Quarantine Package
- Health Checkup / Cancer Screening
- Elderly Care / BP / Thyroid Disorders
- Asthma, Heart, Kidney & Liver Diseases

LAB / ECG / 2D ECHO / Pharmacy Services
Home Blood Sample Collection 720 720 0605

Covid Home Quarantine Care
Online Video Consultation
For Appointments / Emergency
+91 720 720 0604 / 05

TIMINGS:
Mon to Sat : 9am-2pm & 5pm-9pm
Sun: 10am-12pm (Appointments Only)

MIG - 281, Mahaveer Towers, Near Preeti Urology Hospital, Road No.4, KPHB, Hyderabad - 500 072




# గ్రామీణ రహదారులకు మహర్దశ

*** రూ.4,976 కోట్ల నిధులతో 7,213 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి ప్రణాళిక**

*** 250 మించి జనాభా కలిగిన ప్రతి గ్రామానికీ రహదారి అనుసంధానం**

*** మ్యాచింగ్ గ్రాంటు 10 శాతానికి తగ్గించేలా కేంద్రంతో మాట్లాడుతాం**

*** ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు అధికారులు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంతో సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



శతఘ్ని న్యూస్: గ్రామాలకు రహదారుల అనుసంధానంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తేనే ప్రగతి సాధ్యమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు తెలిపారు. రూ.4,976 కోట్లు నిధులతో 7,213 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి సిద్ధం చేసిన ప్రతిపాదనలకు చురుగ్గా కార్యరూపం ఇవ్వాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో రహదారుల నిర్మాణం వల్ల పేదరిక నిర్మూలనతోపాటు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు మెరుగవుతాయనే విషయాన్ని అందరం గుర్తుంచుకోవాలన్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు మరింత కోరదామని చెప్పారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ విభాగం అధికారులు, ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు (ఎ.ఐ.ఐ.బి.) అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో ఎ.ఐ.ఐ.బి అధికారులు ఆంధ్రప్రదేశ్ రూరల్ రోడ్డు ప్రాజెక్టు గురించి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి వివరించారు. 250కి మించి జనాభా కలిగిన ప్రతి గ్రామానికి రహదారుల అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. 2018–19 ఆర్థిక సంవత్సరంలో మొదలైన ఈ ప్రాజెక్టు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యతతో కూడిన రహదారుల నిర్మాణం సాధ్యపడుతుందని చెప్పారు. నెలకు రూ.200 కోట్లతో రహదారుల నిర్మాణం చేపడితే ఈ ప్రాజెక్టులో అద్భుతమైన పురోగతి ఉంటుందని తెలిపారు. అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 75 కోట్ల మ్యాచింగ్ గ్రాంటు సమకూరిస్తే బ్యాంకు రూ.125 కోట్ల రుణం మంజూరు చేస్తుందన్నారు.

*** గత ప్రభుత్వ హయాంలో బిల్లుల చెల్లింపులో జాప్యం**

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ “గత ప్రభుత్వం హయాంలో బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణ ప్రక్రియ కుంటుబడింది. ఆ సమస్యను పరిష్కరిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యతతో కూడిన రహదారులు అందుబాటులోకి వచ్చేవి. తద్వారా గ్రామీణ అభివృద్ధి సాధ్యపడేది. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారి ప్రాజెక్టు ద్వారా రహదారుల నిర్మాణం, నిర్వహణ సక్రమంగా సాగేలా చూడాల్సిన బాధ్యత మేం తీసుకుంటాం. పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ విభాగం పనుల్లో పారదర్శకతను ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో సమీక్షించేందుకు ప్రత్యేక పోర్టల్ అభివృద్ధి చేయాలి. ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించేందుకు వీలుగా ఆ పోర్టల్ లో ప్రత్యేక కాలమ్ పొందుపర్చాలి. ఈ ప్రాజెక్టులో రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చాల్సిన 30 శాతం మ్యాచింగ్ గ్రాంటును 10 శాతానికి తగ్గించే విధంగా అవసరమైన మార్పులు చేయాలని కేంద్రం ప్రభుత్వాన్ని కోరతామ”న్నారు. ఈ సమావేశంలో ఎ.ఐ.ఐ.బి. అధికారులు శ్రీ ఫర్హాద్ అహ్మద్, డా.అశోక్ కుమార్, శ్రీ శివరామకృష్ణ శాస్త్రి, పంచాయతీరాజ్ శాఖ చీఫ్ ఇంజినీర్ శ్రీ బాలూ నాయక్, ఏపీఆర్ఆర్పీ అధికారులు శ్రీ సి.వి.సుబ్బారెడ్డి, శ్రీ పి.వి.రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి అప్పల నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన కాళింగా సంక్షేమ సంఘ నాయకులు

శతఘ్ని న్యూస్: ఏలూరులో ఎన్డీఏ కూటమి విజయానికి ఎంతో కృషి చేసిన జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడుని గురువారం జనసేన పార్టీ కార్యాలయంలో కాళింగ సంక్షేమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలబొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాళింగ సంక్షేమ సంఘం అధ్యక్షులు డి.లక్ష్మణ్ మూర్తి, గౌరవ అధ్యక్షులు పైడి వెంకట్రావు, కోశాధికారి బి.రామారావు, ఉపాధ్యక్షులు పి. కోటేశ్వరరావు, అన్నెపు గౌర్రాజు సంఘం నాయకులు పాల్గొన్నారు.




## నిత్యవసర ధరల తగ్గింపుపై హర్షం వ్యక్తం చేసిన రెడ్డి అప్పలనాయుడు



శతఘ్ని న్యూస్: ఏలూరు, నిత్యవసర ధరల తగ్గింపుపై రెడ్డి అప్పలనాయుడు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు భారంగా ఉన్నా నిత్యావసర సరుకుల ధరలు నియంత్రణ చేసే దిశగా అడుగులు వేస్తోందనీ, రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు భారంగా ఉన్న కందిపప్పు 181 రూపాయిలు ఉండగా ఉండగా నేడు దాన్ని 160 రూపాయలకు చేసి పేద బడుగు బలహీనవర్గాలకు బాసటగా నిలిచారు. అదే తరుణంలో స్టీమ్ రైస్ ధరలను కూడా తగ్గించడం అనేది ఎంతో ఆనందదాయకమని, గతంలో 55 రూపాయిలు ఉన్న ఈ బియ్యం ధరను 49 రూపాయలకు తగ్గించడం, అలాగే సన్న బియ్యాన్ని 53 రూపాయలు ఉన్నదాన్ని 48 రూపాయలు కే తగ్గించి ప్రజలపై ఉన్న ధరల భారాన్ని ఉపశమనం కలిగించే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ , కళ్యాణ్ పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ ఎంతో కృషి చేశారని, తగ్గించిన ధరలను రైతు బజారులో ప్రజలకు అందుబాటులో తీసుకువచ్చారని రెడ్డి అప్పల నాయుడు హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఈరోజు రాష్ట్రంలో బీసీ కులగనన కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని, తమ వద్దకు వస్తున్న అధికారులకు మీవంతు సహాయ సహకారాలు అందించాలని ప్రజలను కోరారు. భవన నిర్మాణ కార్మికుల కష్టాలు తీర్చే విధంగా గృహ నిర్మాణాలు చేసుకుని ప్రజలకు ఉచితంగా ఇసుకను ఎన్డీఏ కూటమి అందుబాటులోకి తీసుకొచ్చిన విషయాన్ని రెడ్డి అప్పలనాయుడు గుర్తు చేశారు. గతంలో సుమారు 50 వేలు ఉన్న లారీ ఇసుక ధర నేడు కేవలం రవాణా కూలీ ఖర్చులతో నేరుగా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ప్రక్షాళనం చేస్తూ ప్రజలకు సుపరిచితమైన పాలన అందించాలని పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషిని రెడ్డి అప్పలనాయుడు కొనియాడారు.

## ఉచిత వైద్య శిబిరం



శతఘ్ని న్యూస్: కొవ్వూరు నియోజకవర్గం, ఐ.పంగిడి హెల్త్ క్లినిక్ నందు గురువారం జనసేన పార్టీ తరపున రాజమండ్రి కేశవ ఎమర్జెన్సీ డాక్టర్లచే ఐ.పంగిడి, దేచర్ల, మెట్ట గ్రామ ప్రజలకు ఉచితంగా గుండెకు సంబంధించిన పరీక్షలు, ఈసీజీ, అలాగే జనరల్ చెకప్ ను అనుభవజ్ఞులు అయిన డాక్టర్ చే పరీక్షలు జనసేన నాయకులు జడ్డు పెదకాపు ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన నాయకులు గాయత్రీ వేంకటేశ్వరరావు, పికే రంగారావు, కొప్పాక విజయ్ కుమార్, సుంకర సత్తిబాబు, వాసిరెడ్డి వేంకటేష్, పెరుగు శివ, మడిచర్ల నాగరాజు, పూటి జగదీష్, బోల్లా గోవిందు, బ్రహ్మం, అలాగే జనసేన ఏకైక వార్డు నెంబరు శ్రీమతి కొడమంచిలి నాగమణి మొదలైన జనసైనికులు పెద్దలు, గ్రామస్థులు మహిళలు, డాక్టర్లు, సిబ్బంది మరియు సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ ముత్యం పాల్గొనటం జరిగింది.

## జనసేనపార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్



శతఘ్ని న్యూస్: రాజోలు, ఎన్నికల సమయంలో వారికి ఇచ్చిన మాటకోసం రాత్రి వేళలో త్రాగటానికి త్రాగునీరు లేదు అని అడగటంతో సఖినేటిపల్లి పల్లిపాలెం ప్రజలకు రాజోలు జనసేన నాయకులు మరియు జనసేనపార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్ వ్యవస్థాపకులు నామన నాగ భూషణం సొంతఖర్చులతో జనసేనపార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్ ద్వారా త్రాగునీరు అందించటం జరిగింది.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 12 జూలై 2024




## ఆర్.డి.ఓకి సిఎం, డిప్యూటీ సిఎం పోటోలను అందించిన: యల్లటూరు శ్రీనివాసరాజు



శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట పట్టణం, నూతనముగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రములోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఉపముఖ్యమంత్రి చిత్రపటాలను ఏర్పాటు చేయాలని సూచించగా ఆప్రకారం జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు గురువారం రాజంపేట ఆర్.డి.ఓ కార్యాలయము నందు ఆర్.డి.ఓ ని కలిసి వారికి చిత్రపటాలను అందించారు. ఆర్.డి.ఓ సుముఖత వ్యక్తం చేసి వెంటనే చిత్రపటాలను తీసుకొని యల్లటూరు శ్రీనివాస రాజుకి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్.డి.ఓ ని రాజంపేట రెవిన్యూ డివిజన్ పరధిలో గల అన్ని మండల కార్యాలయములలో చిత్రపటాలను ఏర్పాటు చేయాలని అధికారులను సూచించమని యల్లటూరు శ్రీనివాస రాజు కోరారు. ఎవరైనా ఏర్పాటు చేయలేని సందర్భంలో మేము అందిస్తామని ఆర్.డి.ఓకి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నేతలు యల్లటూరు శివరామరాజు, సమ్మెట శివప్రసాద్, కడిమెళ్ల శ్రీనివాస రాజు, షబ్బీర్ అహ్మద్, ఆకుల చలపతి, పత్తి నారాయణ, మన్నేరు లక్ష్మీ నరసయ్య, కోలాటం హరికృష్ణ, కొమ్మినేని సుబ్బరాయుడు, కొమ్మినేని శేఖర్, కొమ్మినేని శివకుమార్, శ్రీను, భాస్కర్, ఏనుగుల మల్లికార్జున, గాజుల మల్లికార్జున, ముత్యాల చలపతి, కంబాయి బాలు, కోలాటం నరసింహ, నామాల శంకర, మల్లం నరసింహ, వల్లంశెట్టి కిష్టయ్య, మన్నేరు నాగ నరసింహులు, నారదాసు రామచంద్ర, గాజుల కుళాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన యల్లటూరు శ్రీనివాసరాజు




శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట పట్టణం ఉదయం పదకొండు గంటల సమయం దాటినప్పటికీ రాజంపేట తాసిల్దార్ కార్యాలయంలో అధికారులు ఎవరూ లేకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ప్రభుత్వ కార్యాలయాలకు ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలను స్వయంగా ఆయనే అందజేయడానికి వెళ్ళినప్పుడు ఆ సమయంలో అక్కడున్నటువంటి మిగిలిన సిబ్బంది కూడా సరైన సమాధానం చెప్పకపోవడంతో ఆయన ఆగ్రహించి ప్రభుత్వం మారిందని ఇకపై మీ తీరు మార్చుకొని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పలికారు. తీరులో మార్పు రాకపోతే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నేతలు యల్లటూరు శివరామరాజు, సమ్మెట శివప్రసాద్,కడిమెళ్ల శ్రీనివాస రాజు, షబ్బీర్ అహ్మద్, ఆకుల చలపతి, పత్తి నారాయణ, మన్నేరు లక్ష్మీ నరసయ్య, కోలాటం హరికృష్ణ, కొమ్మినేని సుబ్బరాయుడు, కొమ్మినేని శేఖర్ ,కొమ్మినేని శివకుమార్, శ్రీను, భాస్కర్, ఏనుగుల మల్లికార్జున, గాజుల మల్లికార్జున, ముత్యాల చలపతి, కంబాయి గారి బాలు, కోలాటం నరసింహ, నామాల శంకర, మల్లం నరసింహ, వల్లంశెట్టి కిష్టయ్య, మన్నేరు నాగ నరసింహులు, నారదాసు రామచంద్ర, గాజుల కుళాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలి: యల్లటూరు శ్రీనివాసరాజు





శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట పట్టణం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి ఫోటోలను ప్రభుత్వం సూచన మేరకు విధిగా ఏర్పాటు చేయాలని యల్లటూరు శ్రీనివాస రాజు తెలిపారు. రాజంపేట ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన పరిశీలించి అక్కడ ఆయన స్వయంగా చిత్రపటాలను సిబ్బంది ద్వారా ఏర్పాటు చేయించారు. తదనంతరం హాస్పిటల్ లోని రోగులకు అందే వైద్యం గురించి ఆరా తీశారు. డయాలసిస్ సెంటర్లో రోగులకు అందుతున్న వైద్యం గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నేతలు యల్లటూరు శివరామరాజు, సమ్మెట శివప్రసాద్, కడిమెళ్ల శ్రీనివాస రాజు, షబ్బీర్ అహ్మద్, ఆకుల చలపతి, పత్తి నారాయణ, మన్నేరు లక్ష్మీ నరసయ్య, కోలాటం హరికృష్ణ, కొమ్మినేని సుబ్బరాయుడు, కొమ్మినేని శేఖర్, కొమ్మినేని శివకుమార్, శ్రీను, భాస్కర్, ఏనుగుల మల్లికార్జున, గాజుల మల్లికార్జున, ముత్యాల చలపతి, కంబాయి గారి బాలు, కోలాటం నరసింహ, నామాల శంకర, మల్లం నరసింహ, వల్లంశెట్టి కిష్టయ్య, మన్నేరు నాగ నరసింహులు, నారదాసు రామచంద్ర, గాజుల కుళాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలను ఏర్పాటు చేయాలి: యల్లటూరు శ్రీనివాస రాజు



శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట పట్టణం గురువారం కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఫోటోలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సూచించినట్లుగా జనసేన పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు గురువారం రాజంపేట పట్టణంలోని ఎమ్.డి.ఓ కార్యాలయం, రెవిన్యూ కార్యాలయము, అర్బన్ పోలీస్ స్టేషను, రూరల్ పోలీసు స్టేషను, సబ్ జైలు,అగ్నిమాపక కార్యాలయం, పంచాయతీరాజ్ కార్యాలయాలలను ఆయన స్వయంగా పర్యటించి సీఎం డిప్యూటీ సీఎం ఫోటోలను అధికారులకు అందజేసి తప్పనిసరిగా కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని సూచించగా అధికారులు సుముఖత వ్యక్తం చేసి చిత్రపటాలను తీసుకుని వెంటనే తగిలిస్తామని తెలిపారు. రాజంపేట ఎమ్.డి.ఓ కార్యాలయము నందు సిఎం డిప్యూటీ సిఎం చిత్రపటాలను అధికారులు ముందుగానే ఏర్పాటు చేయడం చూసి యల్లటూరు శ్రీనివాస రాజు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నేతలు యల్లటూరు శివరామరాజు, సమ్మెట శివప్రసాద్,కడిమెళ్ల శ్రీనివాస రాజు,షబ్బీర్ అహ్మద్, ఆకుల చలపతి, పత్తి నారాయణ, మన్నేరు లక్ష్మీ నరసయ్య, కోలాటం హరికృష్ణ, కొమ్మినేని సుబ్బరాయుడు, కొమ్మినేని శేఖర్, కొమ్మినేని శివకుమార్, శ్రీను, భాస్కర్, ఏనుగుల మల్లికార్జున, గాజుల మల్లికార్జున, ముత్యాల చలపతి, కంబాయి గారి బాలు, కోలాటం నరసింహ, నామాల శంకర, మల్లం నరసింహ, వల్లంశెట్టి కిష్టయ్య, మన్నేరు నాగ నరసింహులు, నారదాసు రామచంద్ర, గాజుల కుళాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## మన వార్డు మన సమస్య

★ ప్రజా సమస్యలే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం.

★ జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్విరామంగా డ్రైనేజీ పారిశుధ్య పనులు.



శతఘ్ని న్యూస్: కొవ్వూరు పట్టణం 3వ వార్డులో వర్షాకాలం ఇబ్బందులు వలన డ్రైనేజీలు నిండిపోయి దోమల వలన ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి వెంటనే పారిశుధ్య డ్రేనేజి పనులను శుభ్రం చేయించడం జరిగింది. డ్రైనేజీల్లో పెరిగిపోయిన చెత్త ఎక్కువ అవ్వడం వల్ల దోమలు ఎక్కువైపోయాయి. వెంటనే స్పందించిన జనసేన పార్టీ కొవ్వూరు టౌన్ అధ్యక్షులు డేగల రాము మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి ఆ వార్డులో పారిశుద్ధ్య డ్రైనేజీ దోమల స్ప్రే కొట్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కొవ్వూరు టౌన్ అధ్యక్షులు డేగల రాము, జనసేన పార్టీ కొవ్వూరు టౌన్ నాయకులు పోలిశెట్టి శివ, కొవ్వూరు నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు గంగుమళ్ళ స్వామి, తెలుగుదేశం పార్టీ కొవ్వూరు టౌన్ నాయకులు పెద్దాడ ఏసు, లంక బుజ్జి పాల్గొన్నారు.

## మారుతి బేకరి అండ్ స్వీట్స్ ప్రారంభోత్సవం




శతఘ్ని న్యూస్: ఎన్టీఆర్ జిల్లా, నందిగామ నియోజకవర్గం, నందిగామ పట్టణంలోని కాకాని నగర్లో నందిగామ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్యని మరియు విజయవాడ కేశినేని శివనాథ్ చిన్నిని మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసిన నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి. అనంతరం నందిగామ పట్టణంలోని గాంధీ సెంటర్ నందు జనసైనికులు పవన్ కుమార్ ఆహ్వానం మేరకు నూతనంగా ప్రారంభించినటువంటి మారుతి బేకరీ అండ్ స్వీట్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న నందిగామ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య మరియు జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, బిజెపి నాయకులు, టిడిపి నాయకులు మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 12 జూలై 2024




## లాంఛనంగా గోమతి నగర్లో ప్రారంభించబడిన నెల్లూరు జిల్లా జనసేన కార్యాలయం



శతఘ్ని న్యూస్: నెల్లూరు, గోమతి నగర్లో జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయం గురువారం లాంఛనంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభించబడినది. త్వరలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు మరియు జనసేన జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రారంభమగునని జనసేన నాయకులు గునుకుల కిషోర్ తెలిపారు. ప్రతి జనసైనికుని మనసులో మాట మా కార్యాలయం ఎక్కడ అనే వాక్యాన్ని పూరిస్తూ భవిష్య జనసేన కార్యకర్తల పునాది వేస్తూ ప్రజలందరూ అనుకుంటున్నట్లుగా మన సమస్యకు పరిష్కారం జనసేన పార్టీ. దానికి నెల్లూరు జిల్లాలో వేదిక గోమతి నగర్ ఈ కార్యాలయం అనే విధంగా ప్రారంభమైందని అన్నారు. జనసేన వీర మహిళలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు నడుమ కోలాహలంగా పూజా కార్యక్రమాలు జరిగాయి.





## జనసేన గ్రామ పర్యటన





శతఘ్ని న్యూస్: పుంగనూరు, నియోజకవర్గ ఇన్చార్జ్ చిన్న రాయల్ ఆదేశాలతో మండల అధ్యక్షుడు నాగభూషణం ఆధ్వర్యంలో పుంగనూరు నియోజకవర్గం, సదుం మండలం, బోరద మంద పంచాయతీ, రామాపురం గ్రామం మరియు ఎర్రాతి వారి పల్లి పంచాయతీ గొట్లవారిపల్లి గ్రామం సమస్యలపై పర్యటనలో భాగంగా గ్రామస్తులు అనేక సమస్యల జనసేన దృష్టికి తీసుకువచ్చారు. ఇందులో అంగన్వాడి పక్కా భవనాలు, తాగునీరు, రోడ్లు, స్కూలు భవనాలు వాటి మరుగుదొడ్లు, పరిసర ప్రాంతాల పరిశుభ్రత వీటన్నిటినీ కూడా పరిశీలించి రాతపూర్వకంగా ఒక వినతిపత్రాన్ని మండల ఎంపిడీఓకి అందించడం జరిగింది. పై సమస్యలపై వీలున్నంత తొందరగా పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ చిన్న రాయల్, మండల అధ్యక్షులు నాగభూషణ్, నియోజకవర్గ సీనియర్ నాయకులు రమణ, పుంగనూరు మండల అధ్యక్షుడు పాముల హరి, కార్యదర్శి తిరుమలేష్, పుంగనూరు పట్టణ అధ్యక్షుడు మణికంఠ, మండల నాయకులు శ్రీకాంత్, వెంకట్రావు, పాల్గొన్నారు.

## డయేరియా పై అవగాహన కార్యక్రమం

శతఘ్ని న్యూస్: కాకినాడ, రాష్ట్ర ప్రభుత్వం వారు చేపట్టిన డయేరియా పై అవగాహన కార్యక్రమాన్ని కాకినాడ జిల్లా మున్సిపల్ కమీషనర్ డి.ఎం & హెచ్.ఓ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో కాకినాడ సిటీ నియోజకవర్గ శాసన సభ్యులు వనమాడి కొండబాబు, జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ఉపాధ్యక్షురాలు సుంకర కృష్ణవేణి, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి అశోక్, కాకినాడ రూరల్, సిటీ జనసేన నాయకులు కలిసి కాకినాడ సూపర్ బజార్ నుండి జగన్నాథపురం బ్రిడ్జి వరకు డయేరియా పై అవగాహన ర్యాలీలో పాల్గొన్న కాకినాడ సిటీ, కాకినాడ రూరల్ నియోజకవర్గ ఎన్.డి.ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు మరియు తదితరులు.




## ప్రత్యేక అమ్మకాల కౌంటర్ ప్రారంభించిన మంత్రి నాదెండ్ల




శతఘ్ని న్యూస్: విజయవాడ రైతు బజార్లో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నాణ్యమైన బియ్యం, కందిపప్పు తక్కువ ధరలకు ప్రజలకు అందించేందుకు ప్రత్యేక అమ్మకాల కౌంటర్ ప్రారంభించిన రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావుతో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి & విజయవాడ తూర్పు నియోజకవర్గం మరియు విజయవాడ పార్లమెంట్ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు పాల్గొనడం జరిగింది.

## క్రోనోకార్పస్ మొక్కలు తొలగించాలి: తీగల చంద్రశేఖర్



శతఘ్ని న్యూస్: నెల్లూరు, పర్యావరణ పరిరక్షణ కోసం అలాగే ప్రజల ఆరోగ్యం కోసం పట్టణ పరిధిలో డివైడర్ల మధ్యలో ఉన్న క్రోనో కార్పస్ మొక్కలు తొలగించాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు కోరారు. క్రోనో కార్పస్ మొక్కల్ని తొలగించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు గురువారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మొక్కల వలన ఉపయోగం కన్నా నష్టాలు ఎక్కువ ఉన్నాయని మన దేశంలో కొన్ని రాష్ట్రాలు కూడా ఈ మొక్కలను నిషేధించడం కూడా జరిగిందని, క్రోనో కార్పోస్ మొక్కలు మానవ మనుగడకు పర్యావరణానికి హాని కలిగగుతాయన్నారు. క్రోనో కార్పస్ మొక్కల వలన పర్యావరణానికి, జీవ వైవిధ్యానికి మానవ మనుగడకు ప్రమాదకరంగా మారుతుందని పర్యావరణవేత్తలు, వృక్ష శాస్త్రవేత్తలు తేల్చారని తెలిపారు. ఒక్కసారి ఈ మొక్కను నాటితే 80 మీటర్ల వరకు దీని వేర్లు భూమిలోకి వెళ్లిపోయి భూ గర్భ జలాలు అడుగంటిపోతాయని తెలిపారు. గతంలో కూడా రెండు పర్యాయాలు క్రోనోకార్పస్ మొక్కలు తొలగించాలని అప్పటి మున్సిపల్ కమిషనర్లకు విన్నవించినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇకనైనా ప్రజల ఆరోగ్యం దృష్ట్యా, అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం ఈ మొక్కలను వెంటనే తొలగించాలని కోరారు. అందుకు స్పందించిన కమిషనర్ వెంకటేశ్వర్లు త్వరలోనే మొక్కలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు యనమల విజయ్, ఎంట్రపాటి సుమన్, దగర హరి తదితరులున్నారు.

## వరదయ్యపాలెం ఎంపీడీవోని మర్యాదపూర్వకంగా కలిసిన సత్యవేడు జనసేన నాయకులు



శతఘ్నిన్యూస్:సత్యవేడునియోజకవర్గం, వరదయ్యపాలెం మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో ఎంపీడీవో ప్రసాద్ ని వరదయ్యపాలెం జనసేన నాయకులు మరియు జనసైనికులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు తులసిరామ్, ప్రధాన కార్యదర్శి వసంత్, వినోద్ సంయుక్త కార్యదర్శి పృద్వి, ముని రత్న తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

శుక్రవారం, 12 జూలై 2024


## మంగళగిరిలో వైభవంగా ఇస్కాన్ జగన్నాథ రథయాత్ర..!



**రథాన్ని లాగి యాత్రను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్ మరియు జనసేన మంగళగిరి ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు**

శతఘ్ని న్యూస్: మంగళగిరి, ప్రముఖ పుణ్యక్షేత్రమైన మంగళగిరిలో ఇస్కాన్ ఆధ్వర్యాన శ్రీ జగన్నాథుని రథయాత్ర వైభవంగా సాగింది. మంగళగిరి బస్టాండు వద్ద నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్, జనసేన మంగళగిరి ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శ్రీ జగన్నాథుడు, బలరాముడు, సుభద్రల విగ్రహాలకు తొలుత హారతి ఇచ్చిన లోకేష్, చిల్లపల్లి. అనంతరం రథాన్నిలాగి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు జై జగన్నాథ్, హరేకృష్ణ, హరేరామ్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. భక్తులు దారి పొడవునా శ్రీ జగన్నాథుని రథం ముందు పాటలు పాడుతూ, సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఆనంద పారవశ్యంలో మునిగిపోయారు. ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు ఒడిశాలోని పిప్లి నుంచి తెప్పించిన రంగుల పందిరి ప్రధాన ఆకర్షణగా నిలచింది. కృష్ణచైతన్య తత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన బృందావనం శ్రీల ప్రభుపాద అడుగుజాడలను అనుసరించి ఇస్కాన్ సంస్థ దేశవ్యాప్తంగా ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో రథయాత్రలను నిర్వహిస్తూ భగవంతుడికి సేవచేసే అవకాశాన్ని కల్పిస్తోంది. ఇందులో భాగంగా గురువారం మంగళగిరిలో నిర్వహించిన రథయాత్రలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ప్రజా సేవ అంటే పరమాత్ముడి సేవ అని అన్నారు. ఇప్పుడు అందరి దృష్టి మంగళగిరి వైపే ఉంది. ఆ దేవుడి ఆశీస్సులతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు. ప్రజల కష్టాలు తొలగి అందరూ సుఖశాంతులతో ఉండేలా ఆ జగన్నాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు.

## నాయకులకు అభినందనలు తెలిపిన గునుకుల కిషోర్



శతఘ్ని న్యూస్: నెల్లూరు రూరల్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచనలతో టెక్కేమిట్ట ప్రాంతంలో మహాలక్ష్మమ్మ గుడి పక్కన ప్రభుత్వ స్థలం వ్యర్థాలు నిండి స్థానికులకు ఇబ్బందిగా ఉండటంతో వాటిని క్లీన్ చేసి పార్కుగా ఏర్పరిస్తే పేద పిల్లలు ఆడుకోవడానికి ఉపయోగపడుతుందని పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించిన మాజీ మేయర్, తెలుగుదేశం నాయకురాలు నంది మండలం భానుశ్రీని జనసేన నాయకులు గునుకుల కిషోర్ కలిసి అభినందనలు తెలపడం జరిగింది. పార్కులు కేవలం ధనికులకే కాదు పేద పిల్లలు ఆడుకోవడానికి పార్కులు అవసరం ఉందంటూ ఐదు సంవత్సరాల ముందు ఎన్నో పార్కులు నిర్మించి ఆగిన మిగిలిన పార్కులు పనులు త్వరలో ప్రారంభిస్తామని చెప్తున్న మున్సిపల్ శాఖామాత్యులు పొంగూరు నారాయణ బాటలోనే తెలుగుదేశం నాయకులందరూ కూడా పేదల పట్ల అభిమానం చూపడం హర్షినీయం. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో వైసిపి నాయకులు సహజ వనరులు ఎలా దోచుకుతినాలి ప్రజలను ఎలా పీడించి డబ్బులు అక్రమంగా సంపాదించాలని ఆలోచనలతో ఉంటే ప్రస్తుత మా ప్రజా ప్రభుత్వ నాయకులు తమ సమయాన్ని పేదల జీవన ప్రమాణాల పెంచేందుకు వెచ్చించటం అభినందనీయం. నంది మండలం భానుశ్రీ గతంలో నగర మేయర్ గా అప్పట్లోనే పార్కుల స్థలాలను వెలికి తీసేందుకు చేసిన ప్రయత్నాలు, సేవలు ప్రజలందరూ మర్చిపోనివని మరొక్కసారి గుర్తు చేశారు.

## నాడు డ్వాక్రా సంఘాలు దేశానికే ఆదర్శం: పెంటేల బాలాజి



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, స్వయం ఉపాధిలో ఏళ్లుగా దేశానికి ఆదర్శంగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ డ్వాక్రా సంఘాలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని సంఘాల మహిళలను నట్టేట ముంచిందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి విమర్శించారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని సీఎం జగన్ డ్వాక్రా మహిళలకు వైకాపా ప్రభుత్వం టోకరా వేసిందన్నారు. వారి పెట్టుబడితో నడిచే స్త్రీనిధి సంస్థను ముంచేసారని మండిపడ్డారు. డ్వాక్రా సభ్యుల జీవనోపాధుల కల్పనకు రుణాలు ఇచ్చేందుకంటూ బ్యాంకుల నుంచి రూ.1,200 కోట్లు అప్పు తీసుకొచ్చి, వాటిని ఇతర అవసరాలకు మళ్లించారని ఆరోపించారు. సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్లుగా రాష్ట్రాన్ని ప్రగతి బాట పట్టిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఈ మేరకు ప్రభుత్వం కార్యాచరణకు శ్రీకారం చుట్టిందని బాలాజి వెల్లడించారు. వైసీపీ పాలనలో పడ్డ కష్టాలను చరమగీతం పాడుతూ డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు నడుం బిగించిందని పేర్కొన్నారు. వివిధ పథకాల కింద పెద్ద ఎత్తున రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ, ఉన్నతి పథకాల ద్వారా రూ.లక్షల్లో లబ్ధి చేకూర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో బ్యాంకు లింకేజీ రుణాలు పొందాలంటే స్వయం సహాయక సంఘాల వారు అనేక ఇబ్బందులు పడేవారని గుర్తు చేశారు. ఇక నుంచి అన్ని పత్రాలు సక్రమంగా ఉంటే దరఖాస్తు చేసిన 24 గంటల్లోనే రుణాలు అందించే విధంగా ఏర్పాట్లు చేశారని వెల్లడించారు. ఒక్కో సంఘానికి రూ.3 లక్షల నుంచి రూ.20 లక్షల వరకూ రుణం మంజూరు చేయనున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో డ్వాక్రా సంఘాలకు రుణపండుగ వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు.

## ఇబ్రహీంపట్నం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం: పోలిశెట్టి



శతఘ్ని న్యూస్: మైలవరం నియోజకవర్గం, ఇబ్రహీంపట్నం మండలంలోని ప్రధాన గ్రామ సామాజిక సమస్యలు ఉన్న గ్రామాలలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు ఎంపీటీసీ సభ్యులు పోలిశెట్టి తేజ గురువారం పర్యటించారు. ప్రతి గ్రామానికి రెండు ప్రధాన సమస్యలు ఎంచుకొని వాటి పరిష్కారం కోసం ప్రయత్నిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలాన్ని అభివృద్ధిలో ఉమ్మడి జిల్లాలో మొదటి స్థానంలో ఉండేలా కృషి చేస్తామని చెప్పారు.

## సుంకర సత్తిబాబు ఆధ్వర్యంలో శ్రమదానం



శతఘ్ని న్యూస్: కొవ్వూరు, జనసేనపార్టీ కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న డ్రైన్లు మరియు చెత్త క్లీన్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు, గ్రామ ఎంపీటీసీ ఎరుబండి సురేష్, టిడిపి నాయకులు ఎరుబండి వీర వెంకటరావు, ఎక్స్ ఎంపీటీసీ పెండ్యాల శీను తదితరులు పాల్గొన్నారు.

## అందరికి అందుబాటులో నిత్యవసర ధరలు



శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో రైతు బజార్లో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నాణ్యమైన బియ్యం, కందిపప్పు తక్కువ ధరలకు ప్రజలకు అందించేందుకు ప్రత్యేక అమ్మకాల కౌంటర్ ప్రారంభించిన అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, జనసేన-టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవాలయాలలో ఉన్నత విలువలు గల వారిని నియమించాలి: వబ్బిన సన్యాసి నాయుడు




శతఘ్ని న్యూస్: శృంగవరపు కోట, టీటీడీ, ప్రముఖ దేవాలయాలలో భక్తులు, ఉన్నత విలువలు గల వారిని నియమించాలి. దక్షిణ భారత కాపు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిది వబ్బిన సన్యాసి నాయుడు. గతంలో జగన్ ప్రభుత్వం టీటీడీ ప్రముఖ దేవాలయాలు కమిటీలలో ముఖ్యమంత్రిగా దొంగలు, సీబీఐ, ఈడీ కేసుల్లో ముద్దాయిలు, దళారులు, నేరస్తులను ఎక్కువ సంక్యలో నియమించి కలుషితం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు ఇద్దరు మంచి వారిని నియమించాలి. దేవాలయాల ప్రతిష్టను కాపాడాలని దక్షిణ భారత కాపు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిది రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు. హిందూ దేవాలయాల చట్టాలను కఠినంగా అమలుపరచి కోట్లాది మంది భక్తులు మనోభావాలు కాపాడాలని వబ్బిన సన్యాసి నాయుడు కోరారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 12 జూలై 2024




## ఇది అందరి గెలుపు - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



శతఘ్ని న్యూస్: తిరుపతిలో జనసేన, టిడిపి, బిజెపి కూటమి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అత్యధిక మెజారిటీతో గెలిచిన సందర్భంగా గురువారం 23, 24, 25, 29, 30, 31, 36, 37 వార్డ్ ల క్లస్టర్ ఇన్చార్జిలు, వార్డు అధ్యక్షులు, కూటమి ముఖ్య నేతలు, కార్యకర్తలతో ఎమ్మెల్యే ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కూటమి నేతలు ఎమ్మెల్యే దృష్టికి పలు స్థానిక సమస్యలను తీసుకోవచ్చారు. గత వైసిపి ప్రభుత్వంలో బాధింపబడ్డ మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు వారిని ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేశారో ఎమ్మెల్యేకి వివరించారు. జనసేన ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు మాట్లాడుతూ మిమ్మల్ని ఇబ్బంది పెట్టిన వారిని గుర్తుపెట్టుకుంటామని, కచ్చితంగా వారికి తగిన బుద్ధి చెబుతామన్నారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కార దిశగా ముందుకు వెళతామని కూటమి శ్రేణులకు హామీ ఇచ్చారు. స్వాతంత్రం వచ్చినప్పటినుంచి తిరుపతిలో ఎన్నడూ లేని విధంగా తిరుపతిలో అత్యధిక మెజారిటీతో తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఇది అందరి గెలుపుని, ఆరణి కొనియాడారు. ఈ సమావేశంలో సంబంధిత క్లస్టర్ ఇన్చార్జిలు, వార్డు అధ్యక్షులు, కూటమి ముఖ్య నేతలు, కార్యకర్తలు, వీరమహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే శ్రీమతి లోకం మాధవి



శతఘ్ని న్యూస్: భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం పనులను పరిశీలించేందుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుని మరియు కేంద్ర పౌరవిమానాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడుకి నెల్లిమర్ల నియోజకవర్గం శాసనసభ్యురాలు శ్రీమతి లోకం మాధవి మరియు నెల్లిమర్ల నియోజకవర్గం టిడిపి ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు ఘన స్వాగతం పలికడం జరిగింది.

## గంట్యాడ మండలంలో పర్యటించిన కూటమి నాయకులు



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ నాయకులు డా.రవి కుమార్ మిడతాన గురువారం గంట్యాడ మండలంలో పలు గ్రామాల్లో బూడతనపిల్లి, చిన్న మనపూరంలో పర్యటించి, ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొని, ప్రజలతో మాట్లాడి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పన విషయంలో ప్రాధాన్యం ఇస్తామని రోడ్లు, తాగునీరు, డ్రెయిన్ వీధిలైట్లు ఏర్పాటుకు చర్యలు చేపడతామని దీర్ఘకాలికంగా పట్టి పీడిస్తున్న సమస్యలు నేరుగా ప్రజలు నుంచి తెలుసుకొని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వనర్ బొమ్మిడి ఎర్ని నాయడు, టిడిపి మాజీ ఎంపీపీ రంధి రాము, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బౌద్ధమతానికి దగ్గరైన కళ చెడీ - తాళింఖానా: శ్రీలంక బౌద్ధ బిక్షవు బొద్ది హీన్



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, 200 ఏళ్ళక్రితం ప్రాచీన యుద్ధకళలో భాగమైన చెడీ-తాలింఖానా విద్యను మాయన్మార్ దేశంలో తన మేనమామ వద్ద నేర్చుకుని తెలుగు గడ్డకు పరిచేయం చేయడం చాలా గొప్ప విషయమని శ్రీలంక బౌద్ధ బిక్షవు బొద్ది హీన్ అన్నారు. అమలాపురం పట్టణంలో అబ్బిరెడ్డి రామదాసు కుటుంబ సభ్యులైన అబ్బిరెడ్డి సురేష్ ను శ్రీలంక బౌద్ధ బిక్షవు బొద్ది హీన్ కలుసుకున్నారు. శ్రీలంకలో చెడీ తాళింఖానా విద్య పట్ల అక్కడి ప్రజలు ఆశక్తి చూపుతారని అటువంటి విద్యను అబ్బిరెడ్డి రామదాసుతో పాటు, కుమారుడు నరసింహారావు, మనుమడు రామదాసు కాపాడుకుంటూ వచ్చి ఈ జనరేషన్లో మునిమనుమడు మల్లేష్ అమెరికాలో స్థిరపడినా ఏటా దసరా ఉత్సవాలు నిర్వహించడం గొప్పవిషయం అన్నారు. తాను తెలుగు రాష్ట్రల్లో గత నెలరోజులుగా చాలా జిల్లాలు పర్యటించానని అబ్బిరెడ్డి రామదాసు ఏర్పాటు చేసిన తాళింఖానా చరిత్రను అడిగి తెలుసుకున్నారు, బ్రిటిష్ ప్రభుత్వం అబ్బిరెడ్డి రామదాసుకు తామ్రపత్రం ఇచ్చింది. నాటి నుండి మూడోతరం రామదాసుకు ఆంధ్రరత్న అవార్డు వరించడం వరకు చాలా ఆనందం తెప్పించాయి అనంతరం అబ్బిరెడ్డి రామదాసు, నరసింహరావు, రామదాసు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గంగుమళ్ల శ్రీనివాస్, దూడల ఫణి, అబ్బిరెడ్డి మూర్తి, పప్పొప్పుల తనేష్, గారపాటి బాలాజీ, వల్లభరెడ్డి వాసు, సత్తి శివ, గుర్రాల రమేష్, దిలీప్ వింటి, బండారు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ కొత్తపురమ్మ తల్లి ఆలయ పునఃనిర్మాణం



శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా, రాయచోటి నియోజకవర్గ పరిధిలోని సంబేపల్లి మండల పరిధిలో దుద్యాల గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ కొత్తపురమ్మ తల్లి దేవస్థానం నందు కమిటీ సభ్యులు స్థానికులు గ్రామ పెద్దలు గ్రామప్రజలు భక్తాదులు సమక్షంలో ఆలయ పున:నిర్మాణ కార్యక్రమంలో భాగంగా హోమాలు పూజలు నిర్వహించారు. వారి ఆహ్వానం మేరకు రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దేవస్థానం పున:నిర్మాణ పనులు మరియు ఆలయ అభివృద్ధికి గ్రామ పెద్దలు స్థానిక గ్రామస్థులు చుట్టుపక్కల మరియు వివిధ ప్రాంతాల ప్రజలు అమ్మవారి భక్తాదులు భక్తి శ్రద్ధలతో సమన్వయం చేసుకుంటూ కలిసికట్టుగా భారీ ఎత్తున ప్రతిఒక్కరూ తరలివచ్చి ఆలయం పున:నిర్మాణానికి ఎవరికివారు స్వచ్చందంగా సహాయ సహకారాలు అందించి అమ్మవారి కృపకు పాత్రులు అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సాంబశివ, మాజీ సర్పంచ్ కోటేశ్వరరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, చెన్నశెట్టి జనార్ధన్, సుబ్బారెడ్డి, తాతిరెడ్డి, రామ్ గోపాల్ రెడ్డి, హరికృష్ణ, రెడ్డప్పరెడ్డి, సాయి, స్థానికులు, గ్రామప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువెళ్లి మాకు న్యాయం చేకూర్చండి - తిరుమల నిర్వాసితులు

శతఘ్ని న్యూస్: తిరుమలలో నివసిస్తున్న సుమారు 400 మందిని గతంలో కుటుంబానికి ఒక పర్మినెంట్ ఉద్యోగం టీటీడీలో కల్పిస్తామని, వారి నివాసాలను తిరుపతికి మార్చుకునేలా ఆనాటి టిటిడి బోర్డు హామీ ఇచ్చి 2010లో కొంతమందికి పెర్మనెంట్ ఉద్యోగాలు కల్పించి, మరికొంతమందికి టెంపరరీ ఉద్యోగాలు కల్పించారని గత టీటీడీ పాలక పక్షం ఇచ్చిన మాట ప్రకారం మిగిలిన మాకు కూడా పర్మినెంట్ ఉద్యోగాలు కల్పించాలని గురువారం తిరుపతి జనసేన పార్టీ ఇంచార్జ్ కిరణ్ రాయల్ ను వారి నివాసం నందు తిరుమల నిర్వాసితులు ఎల్లయ్య, శ్రీనివాసులు, వాసు, కుమార్, వెంకట నిరంజన్, గుప్తా, ప్రవీణ్, కుమార్ లు కలిసి 1985, 86 బ్యాచ్ తిరుమల నిర్వాసితులకు టిటిడి రిహాబిలిటేషన్ బెనిఫిట్స్ ఇంప్లిమెంటేషన్ లో కొంతమందికి టీటీడీలో రెగ్యులర్ ఉద్యోగాలు ఇచ్చారని, మరి కొంతమందికి టెంపరరీ ఉద్యోగాలు కల్పించారని వినతిపత్రం అందజేసి మా సమస్యలను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లాలని వారు కోరారు. ఈ సందర్భంగా కిరణ్ రాయల్ వారి సమస్యలను అడిగి తెలుసుకుని కచ్చితంగా పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తానని వారికి హామీ ఇచ్చారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 12 జూలై 2024





## చాయ్ వాలా.. ఎమ్మెల్యే..!





*** చాయ్ అమ్మి చిరు మహిళా వ్యాపారి చిపూరి విజయలక్ష్మికికి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సాయం**

*** స్వయంగా తానే టీ కాచి కస్టమర్లకు అమ్మి వచ్చిన మూడు వేల రూపాయలను మహిళకు అందించిన రాజానగరం ఎమ్మెల్యే**

శతఘ్ని న్యూస్: రాజానగరం, ఆ ప్రజా ప్రతినిధి చాయ్ వాలా అవతారం ఎత్తారు. రోడ్డు పక్కన టి అమ్ముకుని జీవనం సాగిస్తున్న ఒక చిరు మహిళా వ్యాపారి చిపూరి విజయలక్ష్మికి అండగా నిలిచారు. తాను ఒక శాసన సభ్యుడిగా ఎక్కడా అధికార దర్పం ప్రదర్శించకుండా.. సామాన్యుడిగా మారిపోయారు. నిరాడంబరతకు స్వచ్ఛమైన మనసుకు నిదర్శనంగా నిలిచారు. ఆయనే రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ. గురువారం లాలచెరువు హౌసింగ్ బోర్డ్ కాలనీలోని పరిస్థితులను పరిశీలించేందుకు వెళ్లిన రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ రోడ్డు పక్కన టి అమ్ముకుంటూ జీవిస్తున్న ఓ చిరు మహిళ వ్యాపారి చిపూరి సూర్య విజయలక్ష్మి దగ్గరికి వెళ్లారు. ఆమె వ్యాపారం, కుటుంబ ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అప్పటికప్పుడే ఆ చిరు మహిళా వ్యాపారికి ఏదైనా సహాయం చేయాలనుకున్నారు. వెంటనే తాను ఎమ్మెల్యే అన్న విషయాన్ని కొంచెం సేపు పక్కన పెట్టి చాయ్ వాలా అవతారం ఎత్తారు. తానే స్వయంగా టీ కాచి వచ్చిన కస్టమర్లకు అమ్మారు. కాకపోతే సాధారణంగా ఆ చిరు మహిళా వ్యాపారి చిపూరి సూర్య విజయలక్ష్మి ఒక టీ ఖరీదు ఐదు రూపాయలు పెడితే, ఒక సెలబ్రిటీ మాదిరిగా ఎమ్మెల్యే టీ కాచి అమ్మడంతో ఒక టీ ఖరీదు ₹10 గా నిర్ణయించారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్వయంగా టీ కాచి అమ్మడంతో అక్కడ ఉన్న జనాలు ఆ టీ తాగేందుకు ఆసక్తి ప్రదర్శించారు. దీంతో కేవలం గంట వ్యవధిలోనే సుమారు మూడు వేల రూపాయలు టీ అమ్మడం ద్వారా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సంపాదించారు. ఆ విధంగా ఒక చిరు వ్యాపారిగా మారి ఏమాత్రం భేషజాలకు తావివ్వకుండా ఒక సామాన్యుడిగా టీ కాచి అమ్మడం ద్వారా వచ్చిన 3000 రూపాయలను ఆ చిరు మహిళా వ్యాపారికి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అందించారు. దీంతో చిపూరి సూర్య విజయలక్ష్మి చాలా సంతోషించింది. ఎమ్మెల్యే బలరామకృష్ణకు సంతోషంతో ధన్యవాదాలు తెలిపింది. ఈ దృశ్యాలు లాలాచెరువు జంక్షన్ లో ప్రజలందరినీ ఆశ్చర్యానికి గురిచేసాయి. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణను ప్రజల మనిషిగా సామాన్యుల పాలిట నిజమైన నాయకుడిగా ఆవిష్కరించాయి.

## కౌంటర్లను ప్రారంభించిన రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



శతఘ్ని న్యూస్: రాజానగరం, లాలాచెరువు హోసింగ్ బోర్డు కాలనీ రైతు బజార్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక బియ్యం, కందిపప్పు కౌంటర్లను ప్రారంభించిన రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రారంభించడం జరిగింది. సరసమైన ధరలకు నాణ్యమైన సరుకులు విక్రయించేందుకుగాను ఈ ప్రత్యేక కౌంటర్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు, ఆహార పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.

## పురుగు మందుల డీలర్ల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల







శతఘ్ని న్యూస్: రాజానగరం, కోరుకొండ ఎంపీడీఓ ఆఫీసు మీటింగ్ హాల్ నందు జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు ఆధ్వర్యంలో గురువారం జరిగిన కోరుకొండ డివిజన్ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్ల శిక్షణా కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీలర్లు అందరూ బత్తుల బలరామకృష్ణకి పూలమాలలతో స్వాగతం పలికి చిరు సత్కారం అందజేశారు. అనంతరం బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ దేశానికి రైతు వెన్నెముక అయితే ఆ రైతుకే వెన్నెముక విత్తనాలను, ఎరువులను, పురుగు మందులను అందించే డీలర్లు అని ప్రశంసిస్తూ రైతులకు రెండు పంటలకు అవసరమైన సాగునీరు పుష్కలంగా సకాలంలో అందిస్తానని, అలాగే వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, పనిముట్లు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆసుపత్రుల ప్రగతిని సమీక్షించిన ఎమ్మెల్యే బత్తుల



శతఘ్ని న్యూస్: రాజానగరం, పి.హెచ్.సిలలో నూతన వసతుల కల్పన కొరకై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆదేశించారు. ఆసుపత్రుల సమన్వయ జిల్లా అధికారి (డి.సి.హెచ్.ఎస్) డాక్టర్ పద్మతో ఆసుపత్రుల ప్రగతిని సమీక్షించారు. కోరుకొండ, రాజానగరం పి.హెచ్.సి లను సి.హెచ్.సి గా అభివృద్ధి చేయాలని సంకల్పించామని అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. శ్రీకృష్ణపట్నం, గాదరాడలలో నూతన పి.హెచ్.సి ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. నియోజకవర్గంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా ప్రస్తుతం ఉన్న 3 అంబులెన్సులు (108) చాలవని వాటి సంఖ్య పెంచడానికి ప్రతిపాదనలు చేయాలని ఆయన సూచించారు. తాము సొంతంగా 4 అంబులెన్సులను ఉచితంగా నడుపుతున్నామని వాటిని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు.

## విద్యుత్ పరిస్థితులను సమీక్షించిన ఎమ్మెల్యే బత్తుల



శతఘ్ని న్యూస్: రాజానగరం, నాణ్యమైన విద్యుత్ సరఫరాకు కట్టుబడి ఉన్నామని, అందుకు అనుగుణంగా లో-ఓల్టేజ్ నియంత్రణకు 104 ట్రాన్సఫార్మర్లు అవసరం ఉందని వాటి మంజూరుకు కృషి చేస్తానని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలిపారు. ఎపిఇపిడిసియల్ అధికారులతో విద్యుత్ పరిస్థితులను సమీక్షించారు. ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ప్రభుత్వాన్ని కోరతామన్నారు. ముక్కినాడ, నన్నయ యూనివర్సిటీలలో కొత్తగా ప్రతిపాదించిన 33/11 కెవి సబ్ స్టేషన్స్ అందుబాటులోకి వస్తే విద్యుత్ సరఫరాలో నాణ్యత ఉంటుందని అందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ దాట్ల శ్రీధర్ వర్మ, డిఈఈ చిట్టిరాజు, సన్యాసిరావు, ఎఈ సుబ్రహ్మణ్యం, శ్రీమతి చిన్నారి లక్ష్మి, మదర్ షా, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

శుక్రవారం, 12 జులై 2024







## ప్రజా ప్రభుత్వ స్థాపన మా ధ్యేయం: ఎమ్మెల్యే బొలిశెట్టి

### నిత్యవసర వస్తువుల కనీస ధర పంపిణీ దుకాణ ప్రారంభంలో



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ స్థాపన చేయగా ప్రజా పాలన సాగుతుందని దీనికి అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. తాడేపల్లిగూడెంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనం వద్ద తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం, కందిపప్పు శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెరిగిపోయిన నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో తక్కువ ధరకే బియ్యం కందిపప్పు పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. రాష్ట్రంలోనే తొలిగా తాడేపల్లిగూడెంలో ఈ విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఆనంద నియమన్నారు. ప్రజలు బాధ్యతగా టాక్సులు కట్టే ధోరణి అలవర్చుకోవాలని, అదేవిధంగా అధికారులు అందించే సేవలు నిష్పక్షికంగా ప్రజలకు అందించాలని, వ్యాపారులు రాజకీయ నాయకులు అవినీతికి దూరంగా పనిచేసిన నాడే రాష్ట్రంలో విచ్ఛిన్నమైన వ్యవస్థ గాడిలో పడుతుందనీ, చివరకు నేను అవినీతి చేసిన ప్రశ్నించే ధోరణి ప్రజలు అరవర్చుకోవాలన్నారు.

**★ ఎవరికీ భయపడాల్సిన పనిలేదు నిర్భయంగా వ్యాపారాలు చేసుకోండి: టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి**

తాడేపల్లిగూడెంలో వ్యాపారులు ఎవరు భయపడాల్సిన పనిలేదని నిబంధనల ప్రకారం నిర్భయంగా వ్యాపారాలు చేసుకోవచ్చని తాడేపల్లిగూడెం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి పేర్కొన్నారు. వ్యాపారులకు తమ సహకారం అన్ని సమయాల్లో ఉంటుందని హామీ ఇచ్చారు. గత వైసిపి ప్రభుత్వం లో మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ ఇటు ప్రజలను, ప్రభుత్వాన్ని కూడా దోచుకున్నారని వాటిపై విచారణ చేసి ప్రతి పైసా కక్కిస్తామని హెచ్చరించారు.

**★ ప్రభుత్వ నిర్ణయాన్ని చాంబర్ స్వాగతిస్తుంది: చాంబర్ ఆఫ్ కామర్స్ తాడేపల్లిగూడెం అధ్యక్షులు ఈతకోట తాతాజీ**

పేద ప్రజల ఇబ్బందిని దృష్టిలో పెట్టుకుని తక్కువ ధరకే బియ్యం కందిపప్పు విక్రయించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చాంబర్ ఆఫ్ కామర్స్ తాడేపల్లిగూడెం అధ్యక్షుడు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ పేర్కొన్నారు. రాష్ట్రంలో కందిపప్పు బియ్యం ధరలు పెరిగిన కారణంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే కందిపప్పు బియ్యం విక్రయించేందుకు తాడేపల్లిగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో దుకాణం ఏర్పాటు చేశామన్నారు. మధ్యతరగతి ప్రజలకు కరిష్టంగా రెండు కేజీల కందిపప్పు నుంచి 10 కేజీలకు పైన ఎంతైనా విక్రయిస్తామన్నారు. కందిపప్పు ధర కిలో రూ.160, బియ్యం ధర కిలో రూ.49లకు విక్రయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మరియు ఉమ్మడి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోనం కనకయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మెట్ల



శతఘ్నిన్యూస్:అమలాపురం నియోజకవర్గం, రూరల్ మండలం ఈదరపల్లి గ్రామ వాస్తవ్యులు, బివిసి విద్యా సంస్థల అధినేత బోనం కనకయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామినాయుడు, జిల్లా అధికార ప్రతినిధి నల్లా స్వామి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గ, రాష్ట్ర నాయకులు కోనసీమ జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు దేశంశెట్టి లక్ష్మినారాయణ, కర్రి రామస్వామి, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, అధికార బాబ్జి, పట్టణ కార్యదర్శి నల్లా సుబ్బారావు, సాధనాల ఆదిశేషు మరియు శ్రీను గంధం తదితరులు పాల్గొన్నారు.

## బోనం కనకయ్యకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: అమలాపురం, బివిసి విద్యాసంస్థల అధినేత పెద్దలు బోనం కనకయ్యకి గురువారం వారి జన్మదిన సందర్భంగా అమలాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆకుల బుజ్జి, చిక్కాల సతీష్, గుమ్మాల తాతాకాపు, తూము రమేష్, సత్తి చిన్న, వలవల చిన్న, అమలాపురం టౌన్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్.డి.ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రత సమీక్షా సమావేశం




శతఘ్ని న్యూస్: ఏలూరు, గోదావరి సమావేశ మందిరంలో గురువారం జరిగిన జిల్లా స్థాయి పారిశ్రామిక, పర్యావరణ కార్మిక మరియు భద్రత సమీక్షా సమావేశంలో ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వితో జిల్లా పార్లమెంట్ సభ్యులు, మరియు శాసనసభ సభ్యులతో పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మరియు ఉంగుటూతు నియోజకవర్గ ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపిన శ్రీమతి దారం అనిత



శతఘ్ని న్యూస్: మంగళగిరి, జనసేన పార్టీ తరపున మొదటి ఎమ్మెల్సీగా ఎన్.డి.ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పిడుగు హరిప్రసాద్ ని మంగళగిరి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ సభ్యులు, రాయలసీమ రీజనల్ కో– ఆర్డినేటర్ శ్రీమతి దారం అనిత. ఈ సందర్భంగా ఆమె శాలువాకప్పి తిరుమల శ్రీవారి ప్రసాదం అందజేశారు.

## శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ పి.ఉపేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డా.మాధవరెడ్డి


శతఘ్ని న్యూస్: శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గా పి.ఉపేందర్ రెడ్డి నూతనంగా నియమితులయ్యారు. కావున జనసేన పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంఛార్జి డా.మాధవరెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం జోనల్ కమిషనర్ కి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉన్న ముఖ్యమైన సమస్యలు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, డంపింగ్ యార్డ్ మరియు పెండింగ్ పనులు పూర్తి చేయాలని వీటిపై జనసేన పార్టీ నుండి వినతిపత్రం జోనల్ కమిషనర్ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రదీప్, వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ సాహు, గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు రాజు, సోషల్ మీడియా కో– ఆర్డినేటర్ జి.శ్రవణ్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 12 జూలై 2024






## సచివాలయంలో సిఎం, డిప్యూటీ సిఎం ఫొటోలు ఏర్పాటు చేసిన తిరుపతి దంపతులు

శతఘ్ని న్యూస్: విజయవాడ, రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఫొటోలు విధిగా ఏర్పాటు చేయాలనే ఆదేశాలకు కొంతమంది తిలోదకాలు ఇస్తున్నారు. రాష్ట్రంలో సైకో పాలనకు చరమగీతం పాడిన తరువాత కూడా కొందరు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై ఉన్న అతి ప్రేమను వదులుకోలేక పోతున్నారని 42 వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షురాలు తిరుపతి అనూష సురేష్ ఘాటుగా విమర్శించారు. 127 వ సచివాలయంలో తిరుపతి సురేష్, అనూష దంపతులు గురువారం యుద్ధ ప్రాతిపదికన సిఎం, డిప్యూటీ సిఎం ఫొటోలు ఏర్పాటు చేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని చాలా సచివాలయాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఫొటోలు ఏర్పాటు చేయలేదు. ఈ విషయంపై జనసేన పార్టీ నాయకులు తిరుపతి సురేష్, తిరుపతి అనూష దంపతులు సచివాలయం సిబ్బంది నిర్లక్ష్యంపై ఘాటుగా విమర్శించారు. నగర పాలక సంస్థ అధికారులు తమకు సిఎం, డిప్యూటీ సిఎం ఫొటోలు ఇంకా ఇవ్వలేదనే సమాధానం ఇస్తున్న సచివాలయం సిబ్బంది మాటల్లో ఎంత నిజముందో ప్రభుత్వ అధికారులు నిగ్గుతీయాలని తిరుపతి దంపతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ది సతీష్, తిరుమరెడ్డి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## 42 డివిజన్లో చెత్తాచెదారం తొలగించిన శానిటేషన్ సిబ్బంది



శతఘ్ని న్యూస్: విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చేయాలని శానిటేషన్ అధికారులకు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి తగు ఆదేశాలు జారీ చేశారు. 42వ డివిజన్లో ఉన్న చెత్త చెదారం, పారిశుద్ధ్య సమస్యలతో పాటు, ఈ ప్రాంతంలో దోమలు తీవ్రత ఎక్కువగా ఉందని స్థానికులు జనసేన నాయకులు తిరుపతి అనూష సురేష్ దృష్టికి తీసుకువచ్చారు. స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరికి ఈ సమస్య పరిష్కరించాలని జనసేన నాయకులు తిరుపతి అనూష సురేష్ కోరటం జరిగింది. సంబంధిత సమస్యను పరిష్కరించాలని కార్పొరేషన్ సిబ్బందికి ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారు. కార్పొరేషన్ సిబ్బంది 42 డివిజన్లోని పేరుకుపోయిన చెత్తాచెదారంతో పాటు ఆ ప్రాంతాన్ని శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టారు. తమ సమస్య పరిష్కరించినందుకుగాను స్థానికులు ఎమ్మెల్యే సుజనా చౌదరి మరియు తిరుపతి అనూషకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాగుంట రాఘవరెడ్డి మరియు సురేష్ రెడ్డి లతో సమావేశమైన ఇమ్మడి కాశీనాథ్





శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, మార్కాపురం పట్టణం మాగుంట కార్యాలయం నందు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి మరియు సురేష్ రెడ్డిlaతో సమావేశమైన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్. ఈ కార్యక్రమంలో వక్కలగడ్డ మల్లిఖార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, షఫీ, పిచ్చయ్య, శివ సింగ్, శివకృష్ణ మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## సి.వి.ఎన్ వాసవి ట్రేడర్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఇమ్మడి కాశీనాథ్

శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం ఎల్.వి.ప్రసాద్ కంటి హాస్పిటల్ ప్రక్కన సి.వి.ఎన్ వాసవి ట్రేడర్స్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్. ఈ కార్యక్రమంలో విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, పిచ్చయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## పాదయాత్ర 11వ రోజు



శతఘ్ని న్యూస్: బాపట్ల జిల్లా, వేమూరు నియోజకవర్గం, కొల్లూరు మండలం ఈ 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి పార్టీల కూటమిగా 164 సీట్ల భారీ విజయాన్ని సాధించిన సందర్భంగా కొల్లూరు లాక్ సెంటర్ వినాయకుడు గుడి నుండి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి మరియు కొల్లూరు మండల మాజీ ఎంపీపీ డా.కనగాల మధు నాయకత్వంలో 14రోజులు 400క్మ్ చేసే మహాపాదయాత్రలో 60 మంది కొల్లూరు మండలం నుంచి తిరుపతి వరకు నడుస్తున్నారు. పాదయాత్రలో భాగంగా గురువారం మనుబోలులో విశ్రాంతి తీసుకుని వయా గూడూరు మీదుగా వెళ్ళారు. ఈ సందర్భంగా మనుబొలు జనసేన టీమ్ తరపున అభినందనలు తెలియచేశారు.

## రౌతు జగదీశ్ ను పరామర్శించిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజకవర్గం, లావేరు మండలం, లావేరు గ్రామం, లావేరు గ్రామ జనసైనికుడు & క్రియాశీలక సభ్యుడు రౌతు జగదీశ్ సోమవారం సాయంత్రం బైక్ మీద ఫ్రెండ్ తో కలిసి శ్రీకాకుళం వెళుతుండగా ఎచ్చెర్లలో ఒక కారు వెనుక నుండి వచ్చి ఆక్సిడెంట్ చేసుకొని ఆగకుండా వెళ్ళిపోయింది. తనకి శరీరం మొత్తం చాలా గాయాలు తగలడం జరిగింది. దేవుడు దయవలన ప్రాణాపాయం తప్పింది. ఈ విషయం తెలుసుకొని లావేరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బార్నాలా దుర్గారావు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వాళ్ళ తల్లిదండ్రులకు ధైర్యాని చెప్పి జనపార్టీ మీకు ఎప్పుడు అండగా ఉంటుంది అని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో లావేరు మండల నాయకులు గురిజా శ్రీను, గొర్లె సూర్యనారాయణ, నీలకంఠ, మీసాల రవిబాబు, దోర రాజా రమేష్, రేగాన మూర్తి, రాజేష్ మరియు లావేరు గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

## హిమాలయాలను బైక్ తో అధిరోహించిన సుండుపల్లి యువకుడు




శతఘ్ని న్యూస్: రాజంపేట, కలలు సాధించడానికి తన శ్రమనే ఆయుధంగా మార్చుకొని అత్యంత కఠినమైన హిమాలయాలను బైక్ తో అధిరోహించిన సుండుపల్లి యువకుడు 15 రోజులు 14 రాష్ట్రాలు దాటి తన కల కోసం ప్రయాణం చేశాడు. ధనుష్ ఉన్నాం స్న్ ఆఫ్ నాగేంద్ర ప్రసాద్ ఉన్నాం మాడితాడు గ్రామం సుండుపల్లి మండల్ అన్నమయ్య జిల్లా 7987 కి.మీని 15 రోజులలో ప్రయాణించి మైనస్ 8 ఉన్న వాతావరణంలో కూడా ధైర్యంతో ప్రయాణం చేశాడు. పాకిస్థాన్ బోర్డర్ కూడా వెళ్ళి వచ్చాడు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 12 జూలై 2024







## నిత్యావసరాల కౌంటర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



శతఘ్ని న్యూస్: నరసాపురం పట్టణం రైతు బజార్ లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సబ్సిడీ ధరలకు విక్రయిస్తున్న బియ్యం, కందిపప్పు స్టాల్ ను కూటమి ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు ప్రారంబించారు. నియోజకవర్గంలో నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకు ఉంచాలని, ధరల పెరుగుదలతో బాధపడుతున్న పేదలకు సబ్సిడీ ధరలకు అందిస్తున్న బియ్యం, కందిపప్పు వంటి నిత్యావసరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. బహిరంగ మార్కెట్లో రూ.181కి విక్రయిస్తున్న కందిపప్పును రూ.160కి రూ 56 లకు అందిస్తున్న బియ్యాన్ని రూ 49, రూ 48 సబ్సిడీ ధరలకు విక్రయించడం జరుగుతుందని, వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని. రైతు బజార్ లో రొటేషన్ పద్ధతిలో కౌంటర్లు కేటాయించేలాగా ఆదేశించారు. రైతు బజార్ లో రొటేషన్ పద్ధతిలో కౌంటర్లు కేటాయించేలాగా ఆదేశించారు. అలాగే అక్కడ ఉన్న వ్యాపారస్తులు త్రాగునీరు సమస్యగురించి నాయకర్ కి చెప్పారు. ఆయన వెంటనే ఆధికారులను సంప్రదించి సమస్యను పరిష్కారించాలని కోరారు. అలాగే అక్కడ ఉన్న ఎమ్మార్వో మరియు సబ్ రిజిస్టర్ ఆఫీస్ కు వెళ్ళి అధికారులను వివరలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరావు, ఆకన చంద్రశేఖర్, కోప్పాడ రచింద్రనాథ్ ఠాగూర్, జక్కం శ్రీమన్నారయణ, వలవల నాని, దొండపాటి స్వాములు, బందెల రవింద్ర, వాతడి ఉమా మహేశ్వరావు, గంట కృష్ణ, పోలిశెట్టి సాంబ, కొల్లు పెద్దిరాజు, మాధం వాసు, తోట అరుణ, కోప్పాడి కృష్ణవేణి, పోలిశెట్టి నళిని, శంకు భాస్కర్ నాయుడు, అధికారి అవంతరామరావు, పాలూరి బాబ్జి మరియు జనసేన–టిడిపి–బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వలవల ఆనంతలక్ష్మీదేవి బృందం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కు సత్కారం

శతఘ్ని న్యూస్: నరసాపురం పట్టణంలో అదిపరాశక్తి నృత్యానికేతనం కూచిపూడి నృత్యా శిక్షణా కేంద్రం నాట్యచరిణి: వలవల ఆనంతలక్ష్మీదేవి & బృందం వారి ఆధ్వర్యంలో నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యునిగా అత్యధిక మెజారిటీతో అఖండ విజయం సాధించిన శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ని ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చినిమిల్లి సత్యనారయణ, జక్కం బాబ్జీ కోటిపల్లి వెంకటేశ్వరావు, ధవేజి, అల్లూరి బాబుశ్రీ, పోలిశెట్టి సాంబా, గంటా కృష్ణా, మాధం వాసు, వట్టిప్రోలు సతీష్, తోట అరుణ, కోప్పడి కృష్ణవేణి, పోలిశెట్టి నళిని, అంబటి అరుణ, గ్రంది నాని మరియు జనసేన–టిడిపి–బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కిలారు వెంకట స్వామి నాయుడుకి నివాళులర్పించిన గునుకుల కిషోర్

శతఘ్ని న్యూస్: నెల్లూరు, గురువారం కిలారు వెంకట స్వామి నాయుడు స్మారక సభలో జనసేన నాయకులు గునుకుల కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపుగా 40 సంవత్సరాలుగా రెండుసార్లు కార్పొరేటర్ గా ఒకసారి గంధాలయ చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నెల్లూరు ప్రజల మదిలో చెరగని ముద్ర వేసిన కిలారి వెంకట స్వామి నాయుడు ఇకలేరు అనే విషయం నమ్మశక్యం కాని నిజం. దాదాపుగా నాలుగు దశాబ్దాల పాటు ఒకే పార్టీలో ఉంటూ అందరూ మన్ననలూ పొందుతూ రాజకీయంగా ఎలా నడవడుచుకోవాలో అనే విషయాన్ని నాలాటి వారికి మార్గదర్శకంగా నిలిచారు. నిన్నటి రూరల్ ఎన్నికల్లో కూడా ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు నిస్వార్ధంగా పనిచేసిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## సిసి రోడ్లు, సిసి డ్రైన్స్ ఒకేసారి చేపట్టేలా చూడాలి: ఎమ్మెల్యే బత్తుల

శతఘ్ని న్యూస్: రాజానగరం, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ క్రింద ప్రతిపాదించే రోడ్డు పనులలో అత్యవసరాలను గుర్తించి వెంటనే ప్రారంభించాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. సిసి రోడ్లు, సిసి డ్రైన్స్ ఒకేసారి చేపట్టేలా చూడాలని, రోడ్డు పని ఒకసారి, డ్రైన్ పని మరోసారి చేపట్టడం వలన సమన్వయం కుదరక ప్రజలు ఇబ్బందిపడుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పి.డి మునిలింగం, డిఈ రవి, ఏఈలు పాల్గొన్నారు.



## రైట్ కంప్యూటర్ విద్యార్థులకు మోటివేషన్



శతఘ్ని న్యూస్: విజయవాడ, బీజేపీ రాష్ట్ర మైనారిటీ మోర్చ జనరల్ సెక్రటరీ మరియు రైట్ కంప్యూటర్ వ్యవస్థాపకులు సయ్యద్ బాషా ఆహ్వానం మేరకు గురువారం లబ్బీపేటలో గల రైట్ కంప్యూటర్ విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం మరియు సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు మరియు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి విజయవాడ తూర్పు నియోజకవర్గం మరియు విజయవాడ పార్లమెంట్ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు. ఈ సందర్భంగా సయ్యద్ బాషా గద్దె రామ్మోహన్ మరియు అమ్మిశెట్టి వాసులను సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసిన బోడపాటి శివదత్



శతఘ్ని న్యూస్: పాయకరావు పేట నియోజకవర్గం, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని దార్లపూడి హెలిపాడ్ వద్ద అనకాపల్లి ఎంప్ సిఎం రమేష్, హోం మంత్రి వంగలపూడి అనిత మరియు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ కలిసి అహ్వానం పలకడం జరిగింది.